
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
30 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# పింఛన్ గ్రాఫ్... పడుతోందా..!!

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ఇచ్చే పింఛన్లు పెంచినప్పటికీ కొత్త పింఛన్లు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేయడంతో ఆశావహులో వ్యతిరేకతమవుతోంది. జనవరి నుంచి కొత్త పింఛన్లు ఇస్తామని చెబుతూ వచ్చిన కూటమి నేతలు ఇప్పటివరకు దాని పై మాట్లాడకపోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి. తాజాగా తల్లి తండ్రి లేని పిల్లలకు జనవరి నుంచి పింఛన్లు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే అది ఎంతవరకు సఫలీకృతం అవుతుందో అధికారులకే తెలియాలి. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన వికలాంగులు, వితంతు, ఒంటరి మహిళ పింఛన్లలో పెద్ద ఎత్తున బోగస్ వి ఉన్నట్లు ప్రచారం చేస్తుంది. అందులో భాగంగా ఇప్పటికే కొన్ని పింఛన్ లను తొలగించినట్లు కూడా సమాచారం. ఇలా పింఛన్లను తొలగిస్తే ప్రభుత్వం పై గత ప్రభుత్వం మాదిరి వ్యతిరేకత వస్తుందని అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు ఉన్నతాధికారులతో ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల రాష్ట్ర స్థాయి సమావేశంలో కూడా సీఎం బోగస్ పింఛన్లను ఏరివేయాలంటూ చెప్పటం. ఇందుకు తార్కాణం. గత ప్రభుత్వం కూడా పింఛన్ల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు కూడా తెలిసిందే.. కొత్తగా ఇచ్చే పింఛన్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి..

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో







- సీఎం చంద్రబాబు ఆరా.
- కొత్త పింఛన్లు ఇప్పట్లో లేరట్లేనా.
- ఎదురుచూస్తున్న ఆశావహుల్లో అసంతృప్తి
- బోగస్ పింఛన్లు తొలగించాలంటున్న ప్రభుత్వం
- వికలాంగు పింఛన్లలోనే బోగస్ లబ్ధిదారులు ఉన్నారా..

వృద్ధులు, వితంతు పింఛన్లకు మాత్రం రూ.4000 చొప్పున రెండు నెలల బకాయి కలిపి ఇచ్చారు. దీంతో ఇతర పథకాలను ఆలస్యం చేసినా పెద్దగా మైనస్ కాలేదు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చేందుకు కీలకమైన పలు హామీల్లో ఒకటి పింఛన్ల పెంపు. ఈ ఏడాది మే వరకు రూ.3000లుగా ఉన్న సామాజిక భద్రతా పించన్‌ను రూ.4000లకు పెంచారు. ఇదే సమయంలో దివ్యాంగులకు రూ.3000 వేలుగా ఉన్న పింఛను ఏకంగా ఆరు వేలకు పెంచారు. ఈ రెండు కూడా.. సర్కారు ఏర్పడేందుకు.. దోహదపడ్డాయి. అనుకున్నట్టుగానే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని అమలు చేశారు. దివ్యాంగులకురెండు నెలల బకాయి ఇవ్వలేదు. కానీ, వృద్ధులు, వితంతు పింఛన్లకు మాత్రం రూ.4000 చొప్పున మిగతా 3వ పేజీలో

## నేరాలను నియంత్రించేందుకు ఉక్కు పాదం

- 24 గంటల్లోనే కీలక కేసులు ఛేదిస్తున్నాం
- సైబర్ నేరాల అదుపుకు అవగాహన సదస్సులు
- పక్కా ప్రణాళికతో మహిళా చట్టాల అమలు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ కు రూప కల్పన
- గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాలో నేరని నియంత్రణకు ఉక్కు పాదం మోపుతున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చెప్పారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో జిల్లా పోలీసులు సాధించిన ప్రగతిని, ఛేదించిన కేసులను వెల్లడించారు. ఈ ఏడాదిలో మొత్తం 6515 కేసు నమోదు చేసామన్నారు. గత ఏడాది పోలిస్తే నేరాల సంఖ్య తగ్గిందన్నారు. దొంగతనాలు నియంత్రణకై గతంతో పోల్చుకుంటే 15 శాతం తగ్గాయని చెప్పారు. దొంగతనం కేసులో రూ.10,.53, కోట్లు నష్టపోయినట్లు ఫిర్యాదులు అందగా 33 నుండి 38 శాతం వరకు రాబట్టినట్లు తెలిపారు. అలాగే ప్రధానమైన కేసులు వివరాలు ఇలా ఉన్నాయి. చేబ్రోలు పీఎస్ పరిధిలోని క్రైమ్ నెంబర్ .158/2024 ను పరిశీలిస్తే డబ్బు వివాదాల కారణంగా బ్రెజీర్‌లో సైనైడ్ మిక్సింగ్ ఇస్తూ మృతురాలి నుంచి బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడ్డారు. విచారణ సమయంలో 05.09.2024 14.00 గంటలకు నిందితులు ఏ 1 , ఏ 2 సీడీఆర్ విశ్లేషణ సహాయంతో అరెస్టు చేయబడ్డారు. ఆర్థిక వివాదాల కారణంగా ఏ3 తో కలిసి మిగతా 3వ పేజీలో

## ఆలపాటిని గెలిపిద్దాం






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
మాజీ మంత్రి ఆలపాటి కి అత్యంత ఆప్తులైనా, మిత్రులైనా నక్కా ఆనందబాబు అని మీ అందరికీ తెలుసు. వారిద్దరి స్నేహం ఎంత ఆత్మీయమైనదో ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా మరోసారి స్పష్టమవుతుంది. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా ప్రజల సంక్షేమం దృష్ట్యా కూటమి ప్రభుత్వ ఒప్పందాల కోసం పదవిని త్యాగం చేసిన వ్యక్తి, నాయకత్వానికి నిదర్శనం గా నిలిచే వ్యక్తి, నాయకుడిగా

- రిటైర్డ్ ఉద్యోగులు, గ్రాడియట్స్ ఆత్మీయ సమావేశంలో కేంద్ర మంత్రి పిలుపు
- అనుభవం ఉన్న ఆలపాటిని చట్టసభల్లోకి పంపుదాం

అందరినీ కలుపుకొని వెళ్ల గలిగిన ఆలపాటి వంటి నాయకులు చట్టసభల్లో ఉండాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం గుంటూరులో రిటైర్డ్ మిగతా 3వ పేజీలో

## సోమవారం డయల్ యువర్ కమిషనర్



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : ఈ నెల 30వ తేదీ సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు మాచవరంలో హైందవ శంఖారావం ర్యాలీ .

## రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు నరసింహారావు

మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరంలో సోమవారం సాయంత్రం ఐదు గంటలకు హైందవ శంఖారావం కార్యక్రమంలో భాగంగా మాచవరం ఆర్యవైశ్య సంఘంతో పాటు హిందూ సంఘాల వారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు మాచవరం వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు తెలిపారు .2025 జనవరి 5వ తేదీన విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో ఆర్యవైశ్యులతో పాటు హిందువులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నరసింహారావు కోరారు .అలాగే ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మరియు ఏలూరి శశి ఆధ్వర్యంలో మరియు మాచవరం హిందువుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు .ప్రతి ఒక్క హిందువు ఈ ర్యాలీలో పాల్గొని తమ సమైక్యతను తెలియజేయాలని నరసింహారావు కోరారు.



## ఉప్పలపాడు పక్షుల కేంద్రం మాజీ చైర్మన్‌కు పితృవియోగం

పెదకాకాని, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పలపాడు పక్షుల కేంద్రం మాజీ చైర్మన్ పెరుమాళ్ళ అనిల్ కుమార్ తండ్రి దాసు ఆదివారం మృతి చెందారు.

## 31న పల్నాడు జిల్లాలో సీఎం పర్యటన



నరసరావుపేట, మేజర్ న్యూస్ : ఈనెల 31న నరసరావుపేట నియోజకవర్గం, యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు

**సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన షెడ్యూల్ వివరాలు**

ఉదయం 10.30 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి పల్నాడు జిల్లాకు బయలుదేరుతారు. 10.50 గంటలకు నరసరావుపేట మండలం, యల్లమంద గ్రామానికి చేరుకుంటారు. 11.00 - 11.30 వరకు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారు. 11.35-12.35 వరకు లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 12.40-01.00 వరకు పల్నాడు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు. 01.45 గంటలకు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. 02.55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మన్మోహన్ సింగ్



**మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్**

గుంటూరు మేజర్ న్యూస్ : 1990వ దశాబ్దంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కేంద్ర ఆర్థిక మంత్రిగా, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణలను ప్రవేశపెట్టి సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక రంగాన్ని ప్రగతి బాట పట్టించి దేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనుసంధానం చేసిన దార్శనికుడని కొనియాడారు. ఆదివారం గుంటూరులోని రామన్న పేటలోని జన విజ్ఞాన వేదిక హాలులో మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలతో సత్ఫలితాలే కాక క్రోనీ క్యాపిటలిజం వచ్చి జగన్, ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి మధు కోడాల వంటి కుక్క మూతి పిందెలు వచ్చి పైసా పెట్టుబడి పెట్టకుండా దొంగ కంపెనీలు సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. మన్మోహన్ సింగ్ భారత ప్రధానిగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టాలను అమలులోకి తెచ్చిన మహనీయుడని కీర్తించారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరిదేశ ఖ్యాతి ప్రపంచంలో అప్రతిష్ట పాలవుతున్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన సంస్కరణలు మన దేశ ఖ్యాతిని పెంచాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ శాసన సభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి.రామచంద్ర రాజు, ఇండియన్ టొబాకో అసోసియేషన్ సెక్రెటరీ యార్లగడ్డ అంకమ్మ చౌదరి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, కోవిడ్ ఫైటర్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షు, ప్రొఫెసర్ అరవింద్ పాల్గొన్నారు.

# టిడిపి నేత మక్కెనను విమర్శిస్తే సహించేది లేదు..



- వినుకొండలో గొడవలు సృష్టించేందుకు కుట్ర
- చెడ్డి గ్యాంగ్ ఏర్పాటుచేసి వినుకొండను దోచుకున్న బొల్లా

వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండ సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు ఎన్నో పదవులను అధిరోహించి కొన్ని దశాబ్దాలుగా ప్రజలకు సేవలందించిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావును రాజకీయాల్లో నైతిక విలువలు లేని వ్యక్తి ఎం. ఎన్ ప్రసాద్ చేసిన విమర్శలను వినుకొండ టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు డిఎల్పిఏ లగడపాటి వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారి నాయకత్వంలో వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తుంటే ఓర్వలేని వైసిపి శక్తులు గొడవలు రెచ్చగొట్టేందుకు అసత్యాలు మాట్లాడుతూ విమర్శించడం దారుణమన్నారు. సర్పంచ్ నుండి ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి మక్కెన మల్లికార్జునరావు ఎటువంటి స్థాయి లేని ఎంఎన్ ప్రసాద్ విమర్శించడానికి చూస్తే వైసీపీ అలజడ్లు సృష్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తే అత్యధికంగా ఓటింగ్ వచ్చిన నాయకుడు మక్కెనేని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వైసీపీ నాయకులు నేడు బెల్ట్ షాపుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే అన్నారు. ప్రముఖ న్యాయవాది రామకోటేశ్వరరావు మాట్లాడుతూ 2006లో గుమ్మనంపాడు అగ్రహారం భూములను అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వ్యక్తి ఎమ్మె ప్రసాద్ అని ఆరోపించారు. వైసిపి పాలనలో చెడ్డి గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకుని సెటిల్మెంట్ పేరుతో వినుకొండ అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శించారు. అప్పటి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి దౌర్జన్యాలు దుర్మార్గాలు పాల్పడలేదా అని ప్రశ్నించారు. పేదల పక్షాన నిలిచి పోరాడే వ్యక్తి లాయర్ మూర్తి పై దుర్మార్గంగా ఎస్సీ ఎస్టీ కేసు బనయించారని, ఇటువంటి ఎన్నో దౌర్జన్యాలు దుర్మార్గాలు అక్కృత్యాలు మీకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వైసిపి దుండగులు చేసిన దాడుల్లో తలలు పగిలి చేతులు కాళ్లు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఫిర్యాదు చేసిన పోలీసులు కేసు తీసుకొని దుస్థితిలో ఎన్నో ఉన్నాయన్నారు. ప్రశాంతంగా ఉన్న వినుకొండలో విష సంస్కృతిని తీసుకువచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. పివి సురేష్ బాబు మాట్లాడుతూ వినుకొండ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా హెచ్చిది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు నైతిక విలువలేని ఎంఎన్ ప్రసాద్ విమర్శించడం సహించరానిదన్నారు కి అన్నారు. పదవుల కోసం పార్టీ మారే నీచ సంస్కృతి కలిగిన వ్యక్తి ఎంఎన్ అని తప్పుడు ఆరోపణలు చేస్తూ విమర్శలు చేస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పెమ్మ సాని నాగేశ్వరరావు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ ప్రజలు కూటమికి 31 వెయ్యి మెజారిటీ ఇచ్చి వైసీపీని చిత్తుచిత్తుగా ఓడిచ్చిన మీకు సిగ్గు రాలేదా అని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఎటువంటి అర్హత స్థాయి లేనటువంటి ఎంఎన్ ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పై విమర్శలు చేయటం తగదన్నారు. ఆరు నెలల్లో వినుకొండ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే వ్యసనంతో వైసిపి వినుకొండలో గొడవలు, అల్లర్లు అలజలు సృష్టించేందుకు అసత్య ఆరోపణలు చేస్తూ సబింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమని ఇటువంటి వ్యక్తులకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదులో చరిత్ర సృష్టించిన మంగళగిరి

- మంగళగిరిలో లక్ష మార్క్ దాటిన సభ్యత్వ నమోదు
- నియోజకవర్గ చరిత్రలోనే ఇది ఒక రికార్డ్
- శాశ్వత సభ్యత్వాలలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన మంగళగిరి

మంగళగిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం చరిత్ర సృష్టించింది. సభ్యత్వ నమోదులో లక్ష దాటించి గుంటూరు పార్లమెంట్‌లో మొదటి స్థానంలో నిలిచింది. మంగళగిరి నియోజకవర్గ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. అలాగే శాశ్వత సభ్యత్వాలలో మంగళగిరి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 80 మంది నాయకులు రూ.1,00,000 చెల్లించి శాశ్వత సభ్యత్వాలు తీసుకున్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. రూ.100 సభ్యత్వంతో రూ. 5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది. మంత్రి నారా లోకేష్ కు వచ్చిన మెజార్టీ లాగానే నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాలు అవుతాయని నాయకులు ముందుగానే అంచనా వేయగా ఇప్పటికే లక్ష సభ్యత్వాల మార్క్ దాటింది. మంగళగిరి నియోజకవర్గాన్ని మంత్రి నారా లోకేష్ దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందగా టీడీపీ సభ్యత్వం తీసుకుంటున్నారు. అంతేకాకుండా ఈ సారి యువతీ యువకులు ఎక్కువగా సభ్యత్వం తీసుకునేందుకు ముందుకొస్తున్నారు. గతంలో జరిగిన సభ్యత్వ నమోదులో మంగళగిరి నియోజకవర్గంలో 51,951 వేలు నమోదు కాగా ఈసారి లక్ష దాటించి గతంలో ఉన్న రికార్డును తిరగరాసింది. నియోజవర్గంలో 2,83,575 లక్షల ఓటర్లు ఉండగా ఆదివారం సాయంత్రం నాటికి మొత్తంగా నియోజకవర్గంలో 1,00,422 సభ్యత్వాలు నమోదైనట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. రికార్డు స్థాయిలో జరిగిన సభ్యత్వంపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సభ్యత్వ నమోదుపై మంత్రి నారా లోకేష్ పార్టీ శ్రేణులకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోయిన, పార్టీ నాయకులు ఎటువంటి సమావేశాలు నిర్వహించకపోయిన ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వాలు చేసుకోవడానికి ముందుకు రావడం గొప్ప విషయమని టీడీపీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. సభ్యత్వాలు పునరుద్ధరించుకున్న, కొత్త సభ్యత్వాలు తీసుకున్న సభ్యులకు ఆయా మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు అభినందనలు తెలిపారు.

# పింఛను గ్రాఫ్.. పడుతోందా..!!

(మొదటి పేజీ తరువాయి)

రెండు నెలల బకాయి కలిపి ఇచ్చారు. దీంతో ఇతర పథకాలను ఆలస్యం చేసినా పెద్దగా మైనస్ కాలేదు. చంద్రబాబు ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్ల ను ఇవ్వడం. అవి కూడా ఇంటికే పంపించడం.. తానే స్వయంగా ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం వంటివి చంద్రబాబుకు మంచి మార్కులు పడేలా చేశాయి. ఇతర సూపర్ సిక్స్ పథకాలను కొంత ఆలస్యం చేసినా పెద్దగా ఎఫెక్ట్ అయితే కనిపించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి యూటర్న్ తీసుకుంది. పింఛన్ గ్రాఫ్ పడిపోతోంది. అనర్హులైన వారిని తొలగించే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు పదే పదే శ్రీకారం చుట్టాలని చెప్పడంతో రూ.4000 తీసుకుంటున్న వారిలో ఎక్కడా సంతోషం కనిపించడం లేదు. నిజానికి అనర్హులు ఉన్న మాట వాస్తవమే అయినా.. ఇంత పెద్ద ప్రభుత్వం రూ.4 వేలు ఇవ్వలేకపోతోందా? అనే మేధావుల ప్రశ్నలు కూడా.. సర్కారుకు ఇబ్బందిగానే మారాయి. మరోవైపు.. ఈ నెల పింఛన్ వస్తుందా? రాదా? అనే సందేహాలు కూడా ముసురుకున్నాయి. ఈ పరిస్థితి సాధారణంగా.. పేదలకు ఇబ్బందిగానే మారింది. అయితే.. కొత్త వారికి ఇవ్వాలన్న క్షేత్రస్థాయి లో తమ్ముళ్ల ఒత్తిళ్లు పెరిగాయి. ఎన్నికల సమయంలో చాలామంది ఇళ్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సమయంలో వారు చాలా మందికి పింఛన్ల హామీ ఇచ్చారు. ఇప్పుడు అవి నెరవేర్చాల్సి ఉంది. దీంతోనే ఏరివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కానీ, ఇది బెడిసి కొట్టే అవకాశం ఉందని స్పష్టంగాతెలుస్తోంది. మరోవైపు.. తాము అందరికీ ఇచ్చామని.. ఇప్పుడు ఎందుకు తొలగిస్తున్నారని వైసీపీ కూడా యాగీ చేస్తోంది. మొత్తంగా చూస్తే.. పింఛన్ల పెంపుతో కూటమి సర్కారుకు వచ్చిన గ్రాఫ్ పింఛన్ల ఏరివేతతో పోయే ప్రమాదం అయితే.. ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఎదురుచూస్తున్న అర్హులు**

గత ప్రభుత్వ హయాంలో వేలాదిమంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆరంచల వ్యవస్థలో భాగంగా అనేకమంది అప్పట్లో అర్హత కోల్పోయారు. వీళ్లంతా మళ్లీ కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 30 వేలకు మందికి పైగా ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ ఏడాది జూన్ దరఖాస్తు చేసుకున్న వారికి ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదు. మా దరఖాస్తులు పనికి వస్తాయా రావా అనే మీ మాంసలో అనేకమంది ఉన్నారు. గత ప్రభుత్వం పింఛన్ల కోసం ఆరు నెలలకు ఒకసారి దరఖాస్తు చేసుకునేలా నిబంధన పెట్టింది. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అలాంటి నిబంధన లేదని చెబుతూనే కొత్త పెన్షన్లకు ఇంతవరకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా పింఛన్లు పై సర్కార్ ఒక నిర్ణయం తీసుకోకపోవడం పది విమర్శలకు తావిస్తోంది. దీంతోపాటు కొత్త రేషన్ కార్డులను కూడా ప్రభుత్వం జారీ చేయలేదు. అంతేకాకుండా గత ప్రభుత్వం ఇచ్చిన కార్డులను మారుస్తామని అనేకసార్లు ప్రకటన చేసిన ప్రభుత్వం ఇంతవరకు ఆ దిశగా ఏ మాత్రం అడుగులు వేయలేదు. కొత్తగా ఉన్న అర్హులకు రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత పెన్షన్లు ఇస్తారా? వాటితో సంబంధం లేకుండా పింఛన్లు ఇచ్చాక ఎదురుచూస్తున్న అర్హులకు రేషన్ కార్డ్ ఇస్తారా అనే విషయంలో ప్రభుత్వం ఇంకా తర్జన భర్జన పడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ గ్రాఫ్ తగ్గకముందే పింఛన్లపై సర్కార్ ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## కానిస్టేబుల్ దేహ దారిడ్య పరీక్షలకు సర్వం సిద్ధం : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరగనున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షల దృష్ట్యా ఆదివారం కొలమానాలు తీసే కంప్యూటర్ యంత్రాల పనితీరును పరిశీలించి, సాంకేతిక సమస్యలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కంప్యూటర్ యంత్రాల్లో తీసే కొలమానాలు, సమయాల కచ్చితత్వం, పరీక్షించేందుకు పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా ఎత్తు, ఛాతీ కొలతలు, పరుగు పందేలను నిర్వహించారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరీక్షలను నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట జిల్లా అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి (అడ్మిన్), హనుమంతు (ఏఆర్), గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో అద్దంకి వెంకటేశ్వరరావులు, పోలీసులు పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించేందుకు ఉక్కు పాదం

(మొదటి పేజీ తరువాయి)

మాయమాటలతో మృతురాలిని వడ్లమూడి గ్రామ పొలిమేరకు తీసుకువచ్చినట్లు వారు అంగీకరించారు. ఆమెను సైనైడ్ కలిపిన బ్రీజర్‌ను తాగేలా ప్రేరేపించి చంపారు. నేరం జరిగిన తర్వాత, ఏ .1, ఏ .2 మరణించిన వ్యక్తి మృతదేహం నుండి మేటీస్, వెండి చీలికలతో కూడిన గోల్డ్ ఇయర్ స్టడ్‌లను దొంగిలించారు. విచారణలో, గతంలో ఏ.1 నుండి ఏ .3 కలిసి 5 మందిని హత్య చేసి, మరో ఇద్దరు వ్యక్తులను సైనైడ్ ఇచ్చి చంపడానికి ప్రయత్నించినట్లు తేలింది. ఎస్సీ, ఎస్టీ అకృత్యాల నిరోధక చట్టం:- నరమామిడి. నాగరాజు అనే ముద్దాయి పేరుపోగు.శైలజ అనే మైనర్ బాలికను గొంతు నులిమి దారుణంగా హత్య చేసిన కేసు ఇది.మృతురాలి తల్లి పేరుపోగు.ఎస్తేరు రాణికి నాగరాజుకు అక్రమ సంబంధం ఉంది. మృతురాలి తల్లి ముద్దాయిని కొంతకాలంగా దూరంగా పెడుతూ వేరే వారితో అక్రమ సంబంధం కొనసాగిస్తుంది. ఈ విషయంలో బాలిక కూడా తల్లికి సహకరిస్తుందనే అనుమానంతో మృతురాలని ముద్దాయి గొంతు నిలిమి చంపడం జరిగినది. ఇదే తరహాలో నిందితుడు గతంలో ఒక మహిళను హత్య చేయగా ఇబ్రహీంపట్నం పీఎస్ నందు కేసు నమోదు ఐనది. నిందితుడిని అరెస్టు చేశాము.

**ఇది అత్యాచారం కేసు:-**

పోలీసు అధికారి వలె నటించి ఒక గుర్తుతెలియని నిందితుడు పోతినేని గోపి బి.ఫార్మసీ విద్యార్థినిపై. 08.10.2024 న అత్యాచారానికి పాల్పడగా సిసి టివి ఫుటేజీ సహాయంతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాము.జిజిహెచ్ నుండి పసి పాపని ఎత్తుకెళ్ళిన కేసును చేదించాము. జి జి హెచ్ నుండి ఒక గుర్తుతెలియని మహిళ పుట్టి గంట మాత్రమే అయిన మగ శిశువును కిడ్నాప్ చేసింది. పాప తల్లి ఫిర్యాదుతో వెంటనే స్పందించిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి, గుంటూరు ఎస్పీ వ్యక్తిగత పర్యవేక్షణలో అన్ని పీఎస్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు సమాచారం అందించి ఎట్టకేలకు అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో కిడ్నాప్‌కు గురైన శిశువును గుర్తించారు.

**పీడీ చట్టాలు, బహిష్కరణ:-**

2024 సంవత్సరంలో ఇప్పటివరకు 12 పిడి యాక్ట్ ప్రతిపాదనలు పంపాము. ఒకరిని నగర బహిష్కరణ ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపాము.

**డ్రోన్ కెమెరాలతో నిఘా:**

బైక్ రేసింగ్‌ల, బహిరంగ మద్యపానం, జూదం వంటి కార్యకలాపాలు కొట్లాటలు, గంజాయి వినియోగం పై నిఘా పెంచాము. రౌడీ షీటర్ల కౌన్సెలింగ్, అరెస్టులు..

**కొత్తపేట పి.ఎస్ :** పటాన్ అహమ్మద్, షేక్ యూసుఫ్ షరీఫ్

**అరండేల్‌పేట పి.ఎస్. :** చింతగుంట్ల ప్రవీణ్, మద్దిరాల గోపి

**తెనాలి 2వ పట్టణం పి.ఎస్.:** సముద్రాల పవన్ కుమార్ ఉరఫ్ లడ్డు, కొడాలి గోపి కృష్ణ ఉరఫ్ గోపి ఏ ఉరఫ్ జాంట్

**తెనాలి 3వ టౌన్ పి.ఎస్ :** తలవరస. విజయబాబు ఉరఫ్ అపూను,

**నల్లపాడు పి.ఎస్ :** కంకర.నరేంద్ర రెడ్డి

**మహిళలపై నేరాలు :** ప్రస్తుత సంవత్సరంలో మహిళలపై నేరాలకు సంబంధించి 1035 కేసులు నమోదయ్యాయి.

**సైబర్ నేరాలు :** సైబర్ క్రైమ్ విషయాని కొస్తే, ప్రస్తుత సంవత్సరంలో 221 కేసులు నమోదయ్యాయి,

**రోడ్డు ప్రమాదాలు :** గత సంవత్సరంలో 334 ప్రాణాంతకం 638 సాధారణ రోడ్డు ప్రమాదాలు నమోదైతే, ప్రస్తుత సంవత్సరంలో మొత్తం 413 ప్రాణాంతకం 611 సాధారణ రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి.

**ఎన్ఫోర్స్మెంట్ :** గుంటూరు జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనుల విషయానికొస్తే, గత సంవత్సరంలో 936 కేసులు నమోదు కాగా, ప్రస్తుత సంవత్సరంలో మొత్తం 1695 కేసులు బుక్ చేయబడ్డాయి. 28శాతం పెరిగాయి. ప్రధానంగా పిడిఎస్ బియ్యం, ఇసుక, గంజాయి, మద్యం, వ్యభిచారం అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ ప్రారంభించబడింది.

**సీసీ కెమెరాల ఏర్పాటు :** గుంటూరు జిల్లాలో ఇటీవల 670 సీసీ కెమెరాల ఏర్పాటు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయునికి సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం



**ఈపూరు మేజర్ న్యూస్ :** ఈపూరు ఆదర్శ పాఠశాలలో సోషల్ టీజీటీగా పనిచేస్తున్న మోహన్ బాబును యుటిఎఫ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశారు. ఆదివారం వినుకొండ జాషువా కళా ప్రాంగణంలో ఈ పురస్కారాన్ని ఎమ్మెల్సీ కేఏస్ లక్ష్మణరావు చేతుల మీదుగా అందజేశారు. గుంటూరు చెందిన కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, వినుకొండ యుటిఎఫ్ శాఖల సయుక్తంగా ఈ పురస్కారాల ఎంపిక జరిగింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ఎంఈఓ లు సాంబశివరావు, జఫరుల్లాఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలపాటిని గెలిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారితో ఆయన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను చట్టసభల్లోకి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన కోరారు. రాజేంద్రప్రసాద్ పడే కష్టం, ఆయనకున్న సహనం సాధారణంగా ఏ ఇతర నాయకుల్లోనైనా అరుదుగా ఉంటుంది. నేడు పార్లమెంటు పరిధిలో ఎన్నో గుంతలు పూడుస్తున్నాం. మమ్మల్ని నమ్మి ఓటర్లు ఒక అడుగు ముందుకు వేయండి, మీకోసం మేము వెయ్యి అడుగులు వేస్తాం. పార్లమెంట్, రాష్ట్రాభివృద్ధికి కృషి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. స్థానిక గుంటూరులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ , పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంకె స్టేడియంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎంఎంకె స్టేడియంలో మందడం హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి ఆస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించారు ముఖ్య అతిథులుగాముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య, తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజులు శ్రీనివాసరావు హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య ప్రారంభించారు. తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు రోగులకు మందులు పంపిణీ చేశారు. శిబిరములో హాస్పిటల్ నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ రహీమ్ భాషా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిధి జయసత్య మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానమన్నారని అలాంటి నేత్ర వైద్యాన్ని మందడం హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి ఆస్పటల్ పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి కంటి పొరలు, కంటి శుక్లాల ఆపరేషన్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చేయించడం అభినందనీయమన్నారు. స్టేడియంలో శిబిరం ఏర్పాటుకు స్టేడియం ప్రతినిధులు అవకాశం కల్పించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం ఇన్చార్జి కొత్తపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఎంటీఎంసీ కార్యదర్శి తిరుమల శెట్టి మురళీకృష్ణ, స్టేడియం ప్రతినిధులు మాచర్ల శ్రీనివాసరావు, వుడతా శ్రీనివాసరావు, కొల్లి పూర్ణ, సైదా నాయక్, నాగేశ్వరరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య ప్రమాణ స్వీకారానికి తరలిరండి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా జనవరి 5వ తారీఖున జరగనున్న శ్రీ దూండి రాకేష్ గారి ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి క్రోసూరు మండల ఆర్యవైశ్య నాయకులు తరలిరావాలని నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు చేగు రాము గారు పసుమర్తి శివ సుబ్బారావు సనిశెట్టి శ్రీనివాసరావు, గార్లపాటి గోపి కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల ఆర్యవైశ్య నాయకులు కట్టమూరు అప్పారావు, అనుమల పూర్ణచంద్రరావు, బింగి నవీను, గుగ్గిలం విజయ శేఖర్, అనుమాల సురేషు తదితరులు పాల్గొన్నారు

## ది సిటీ ఎన్జీఓ అసోసియేషన్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ది సిటీ ఎన్జీఓ అసోసియేషన్ డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం మంగళగిరి లోని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు ఉత్తర్వుల మేరకు ది సిటీ ఎన్జీవో అసోసియేషన్ గుంటూరు డివిజన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్జీఓ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షునిగా ఎం నాగరాజు, సహాధ్యక్షునిగా డి ప్రకాశరావు, ఉపాధ్యక్షులు గా బి రాధిక, ఎస్ సాజిద్ అలీ, కార్యదర్శిగా కె సుబ్రహ్మణ్యం, కార్యాలయ కార్యదర్శి గా డి రామకృష్ణయ్య, సహాయ కార్యదర్శులు గా టి బాపూజీ, బి ఏడుకొండలు, కోశాధికారిగా పి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ప్రక్రియకు ఎన్నికల అధికారిగా కె ఆర్ఎస్ గణేష్, సహాయ ఎన్నికల అధికారిగా అడపా రవి, పరిశీలకులుగా ఆర్ వినోద్ కుమార్ లు వ్యవహరించారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి కెఆర్ఎస్ గణేష్ ప్రమాణస్వీకారం చేయించారు.

## ఎంపీడీవో జోహార్ బాబుపై దాడిని ఖండించిన

### నేషనల్ హ్యూమన్ రై ట్స్ కౌన్సిల్ డివిజనల్ చైర్మన్ తాళ్లూరి శౌరిబాబు

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ -1 :** దళిత ఉద్యోగులపై దాడులు ఖండిస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో జోహార్ బాబు పై దాడి చేయటం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.హెచ్.ఆర్.సి) డివిజినల్ చైర్మన్ తాళ్లూరి శౌరిబాబు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి పై రాజకీయాలను పులిమి వైసీపీ చేస్తున్న అరాచకాలు దాడులను వెంటనే



నిలిపివేయాలి, ఎంపీడీవో జోహార్ బాబు పై దాడికి పాల్పడ్డ వ్యక్తిని గుర్తించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన శిక్ష విధించవలసినదిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డివిజనల్ చైర్మన్ తాళ్లూరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ, వ్యక్తిగత కక్షలని ప్రభుత్వ ఉద్యోగి మీదకు పులమటం ఎంతవరకు న్యాయమన్నారు. ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగాన్ని నిర్వహించే పరిస్థితులు లేవని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఈ మేరకు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వారి యొక్క వీధుల్ని సక్రమంగా నిజాయితీగా నిర్వహించేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నామన్నారు. ఈ సమస్యని ఇంతటితో ఆపకుండా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు దృష్టికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి వాళ్ళు ఎంతటి వారైనా శిక్షపడేలాగా పోరాటానికి ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.హెచ్.ఆర్.సి ) అండగా ఉంటుందని తెలియజేశారు.

# ఆర్థిక సంస్కరణల రూపకర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆదర్శప్రాయులు



**డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ మంత్రివర్యులు**

గుంటూరు మేజర్ న్యూస్ : 1990వ దశాబ్దంలోకేంద్ర ఆర్థిక మంత్రిగా సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీ కరణను ప్రవేశపెట్టి కొట్టుమిట్టాడుతున్న భారతదేశ ఆర్థిక రంగాన్ని ప్రగతి బాట పట్టించిన దార్శనికుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆదివారం గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన మన్మోహన్ సింగ్ సంస్మరణ సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ప్రధానిగా ఉపాధి హామీ పథకాన్ని, సమాచార హక్కు చట్టాన్ని అమలులోకి తెచ్చిన మహనీయుడని, నిజాయితీ, నిరాడంబరతకు నిలువుటద్దం అన్నారు. విదేశీమారక ద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరి ప్రపంచంలో అప్రతిష్టపాలు అవుతున్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్కరణలు భారత జాతి ఖ్యాతిని పెంచిందన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అవార్డును అందించాలని అన్నారు. ఢిల్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని, వారి రచనలతో, వారి ఉపన్యాసాలతో మంచి మ్యూజియంను ఏర్పాటు చేయాలని కోరారు. ఆగ్నేయ ఆసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంచుకొని 2004లో 1300 కోట్ల డాలర్లు ఉన్న భారత ఆసియా వాణిజ్యాన్ని 2014 నాటికి 7000 కోట్ల డాలర్లకు పెంచినారన్నారు. విదేశీ వ్యవహారంలో సరిహద్దు దేశాలతో సత్సంబంధాలు పెంచినారని, అమెరికా, రష్యా, చైనాల చుట్టూనే తిరిగే అంతర్జాతీయ రాజకీయాలకు భిన్నంగా బహుళ పక్ష సహకారం కోసం మన్మోహన్ సింగ్ శ్రమించారన్నారు. భారతదేశ ఖ్యాతిని పెంచిన విలక్షణ, విదేశాంగ విధానాన్ని అమలు చేశారన్నారు. భారత్ అమెరికాతో అణు ఒప్పందం చేసుకోవడం ద్వారా భారతదేశ ప్రతిష్ట మరింత పెంచినారని, దీనిని వ్యతిరేకించిన వామపక్ష పార్టీలు చారిత్రిక తప్పిదాన్ని చేసి నేడు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడ్డాయన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు ప్రొఫెసర్ డి ఎ ఆర్ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ 1990లో 14 శాతం ఉన్న ద్రవ్యోల్బణాన్ని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్.బి.ఐ గవర్నర్ గా ఉంటూ ఆరు శాతానికి తగ్గించారన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ చైర్మన్ గా ఉంటూ ఉన్నత విద్యలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. కేంబ్రిడ్జ్, ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులుగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా పలు ఆర్థిక సంస్కరణలకు పునాది వేసినారన్నారు. ఈ సంస్మరణ సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసన సభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, ఇండియన్ టొబాకో అసోసియేషన్ సెక్రటరీ యార్లగడ్డ అంకమ్మ చౌదరి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, కోవిడ్ ఫైటర్ వ్యవస్థాపకులు పఠాన్ అల్లాబక్షు, ప్రొఫెసర్ అరవింద్ లు ప్రసంగించారు. తొలుత భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

# పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించండి



గుంటూరు మేజర్ న్యూస్: 2025 మార్చిలో శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ఎన్జీవో కళ్యాణమండపంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో 50 కి పైగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ప్రజా సంఘాలు తీర్మానించాయి. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 2007 లో శాసనమండలి తిరిగి పునరుద్ధరించిన తరువాత గత 17 ఏళ్లలో 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా గెలుపొంది నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించారని చెప్పారు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు నిరుద్యోగులు రైతులు కౌలు రైతులు కార్మికులు, విద్యార్థులు మొదలుకు వారి సమస్యలపై శాసనమండలి వేదికగా పనిచేశానని చెప్పారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిజాయితీగా పనిచేశామని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయ ప్రయోజనాల కోసం పిడిఎఫ్ పనిచేస్తున్నదని తెలిపారు. ప్రైవేటు ఉపాధ్యాయసంఘం నాయకులు నాగయ్య మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రయోజనాల కోసం లక్ష్మణ్ రావు పనిచేస్తారని చెప్పారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు వి వి కే సురేష్ మాట్లాడుతూ ఎల్ఐసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలను లక్ష్మణరావు బలపరిచారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకురాలు రత్న, మోడల్ స్కూల్స్ యూనియన్ నాయకులు హేమలత, సిఐటియు నాయకులు లక్ష్మయ్య, యూనివర్సిటీ యూనియన్ నాయకులు భాను ప్రసాద్, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు గాంధీ మోహన్ రావు, పోస్టల్ యూనియన్ నాయకులు రామకృష్ణ, అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ఆవాజ్ నాయకులు చిష్టి ,గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకురాలు ధనలక్ష్మి, పాలి టెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకురాలు స్వాతి తదితరులు ప్రసంగించారు.

### తొలగించిన ఆరోగ్య సహాయకుల ఉద్యోగాల సాధనకై..

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్త 'వేడుకోలు' కార్యక్రమం!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైద్య ఆరోగ్య శాఖలో తొలగించిన ఆరోగ్యసహాయకుల ఉద్యోగాల సాధన కోసం నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 'వేడుకోలు' కార్యక్రమం ఆరంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రసాద్ ఇందుకు సంబందించిన వివరాలు తెలియజేసారు. ఉద్యోగాలు కోల్పోయిన ఆరోగ్యసహాయకులు తమను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో సహా ఎన్.డి.ఏ ప్రధాన పక్షం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని, జనసేన పార్టీ కి సంబందించి ఆ పార్టీ ముఖ్య నేతలను కలిశారు. ఈ సందర్భంగా తమకు జరిగిన



అన్యాయం గురించి ఉద్యోగాల నుంచి తొలగింపుకు గురైన ఆరోగ్యసహాయకులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇప్పటివరకూ మంత్రుల వరకే పరిమితమైన ఈ వేడుకోలు కార్యక్రమాన్ని ఇక నుంచి అన్ని ప్రాంతాల్లో ఎన్.డి.ఏ కూటమి ప్రధాన నేతలను, శాసనసభ్యులను కలిసి తమకు న్యాయం చేయాలని బాధితులు అభ్యర్ధించనున్నారని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం తప్పకుండా తమకు

**పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్ వెల్లడి**

న్యాయం చేస్తుందనే నమ్మకం, విశ్వాసం తమకు వుందని, అయితే అడక్కుండా అమ్మ అయినా పెట్టదన్నట్టు బాధను చెప్పుకుంటేనే కదా సమస్య తీరేది అన్నట్టు పెద్దలందరికీ తమ గోడు చెప్పుకునే కార్యక్రమం చేపట్టామన్నారు. అన్ని జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో ఎన్.డి.ఏ పార్టీల కూటమి నేతలందరినీ ప్రత్యేకించి కలుస్తూ విషయాన్ని అర్ధమయ్యేలా వారికి వివరిస్తూ రోడ్డునపడ్డ ఆరోగ్యసహాయకులను తక్షణమే ఆదుకోవాలని కోరుతారన్నారు. ఉద్యోగాలు కోల్పోయిన తీవ్ర వత్తిడితో ఇప్పటికే ముగ్గురు బలైపోయారని, మరింత మంది బలి కాక ముందే అధికారులు, ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్ కోరారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన





**క్రోసూరు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన కన్పించింది. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో జరిగిన మెగా జాబ్ మేళాకు భారీగా హాజరైయ్యారు. జాబ్ మేళాలో 35 కి పైగా పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించిన దిగ్గజ కంపెనీలు పాల్గొన్నారు. మెగా జాబ్ మేళాకు 1800 మంది నిరుద్యోగులు కాగా ఉద్యోగాలకు 600 మందిని కంపెనీలు ఎంపిక చేసారు. జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తన చేతుల మీదుగా నియామక పత్రాలు ఎమ్మెల్యే ప్రవీణ్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గం లో నిరుద్యోగ యువత అధికంగా ఉండడాన్ని ఎన్నికల సమయంలో గమనించి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చానన్నారు. అయితే ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు- ప్రతి 3 నెలలకోసారి నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. రానున్న రోజుల్లో దిగ్గజ ఫార్మా కంపెనీలు కూడా జాబ్ మేళాలో పాల్గొనేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. శ్రీ సిటిలో వచ్చే పెద్ద కంపెనీలతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, నాన్ పొల్యూషన్ కంపెనీలను నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ హాబ్ ఎర్పాటుతో పాటు వైకుంఠపురం బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రానున్న ఐదు సంవత్సరాల్లో పది వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. చంద్రబాబు గారు రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నామ న్నారు. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి తెచ్చేందుకు మంత్రి లోకేష్ గారు నిరంతరం కృషి చేస్తుమన్నారు. చంద్రబాబు గారు, మంత్రి లోకేష్ గారి స్పూర్తితో పెదకూరపాడు నియోజకవర్గంలో నిరుద్యోగం లేకుండా చేసేందుకు అన్నీ విధాల కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఏఎన్‌యులో ముగిసిన జూడో టోర్నమెంట్



**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:-** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న సీనియర్ స్టేట్ జూడో టోర్నమెంట్ ఆదివారంతో ముగిసిందని ఆంధ్ర ప్రదేశ్ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్ సుబ్బారావు, సీఈవో నామిశెట్టి వెంకట్, శ్రీహరి నాయుడు లు తెలిపారు. ఈ టోర్నమెంటుకు జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకులుగా ఉమేష్ కుమార్ సింగ్ హాజరయ్యారని పేర్కొన్నారు. టోర్నమెంట్లో విజేతలకు మెడల్స్ అందజేశారు. సీనియర్, క్యాడెట్, సబ్ జూనియర్ కేటగిరీలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ జరిగిందని వివరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ మెన్ కేటగిరీలో 60 కేజీలు, 66 కేజీలు, 73 కేజీలు, 81 కేజీలు, 90 కేజీలు, 100 కేజీలు, ప్లస్ 100 కేజీల కేటగిరిలో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే మహిళల కేటగిరిలో 48 కేజీలు, 52 కేజీలు, 57 కేజీలు, 63 కేజీలు, 70 కేజీలు, 75 కేజీలు, ప్లస్ 78 కేజీల విభాగంలో పోటీలు జరిగాయని తెలిపారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన యూనివర్సిటీ ఇన్చార్జి వీసీ ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పి పి ఎస్ పాల్ కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పెండింగ్‌లో ఉన్న రూ.3580 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌ని విడుదల చేయాలి

- డిసెంబర్ 30న విజయవాడ ధర్నా చౌక్ నందు పోరు దీక్ష
- విద్యార్థి, యువజన సంఘాల పిలుపు




**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ హాజరయ్యారు. ముందుగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, నెలలు గడుస్తున్నా, విద్యా దీవెన, వసతి దీవెన లను,( ఎంటిఎఫ్, ఆర్ టి ఎఫ్) మార్చినది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంలో అలసత్వం వహిస్తున్నది, అందువల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి గురవుతున్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని, ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఆమేరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం, యాజమాన్యాల వద్ద 7 లక్షల విద్యార్థులు సర్టిఫికెట్లు ఉంచారు. ప్రభుత్వం యాజమాన్యాల అందరికి పూర్తిగా చెల్లిస్తాం, విద్యార్థులకు అడ్మిషన్స్ సమయాల్లో, పరీక్షల సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదు అనే స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల విద్యార్థుల వద్ద నుండే పేరు మోసిన కళాశాలలో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం వీటన్నిటిని చూస్తూ ఉన్నారు తప్ప కార్యాచరణ సిద్ధం కావడం లేదు,ఆ తరువాత ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి మాట్లాడుతూ ఉన్నత విద్యారంగానికి సంబంధించి జీవో నంబర్ 77 పై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలి, జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలి అని అన్నారు . రెండు నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాల రూపంలో, నిరసనల రూపంలో విద్యార్థుల బాధను తెలియజేసినా కూడా దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందని వాపోయారు. డిసెంబర్ 30న విజయవాడ నగరంలో ధర్నా చౌక్ నందు జరిగే పోరు దీక్షకు విద్యార్థి లోకం పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, అధ్యక్షులు నగర సాయి, ప్రతిపాడు నియోజకవర్గ అధ్యక్షా, కార్యదర్శులు అమర్నాథ,డేవిడ్, అజయ్. కిరణ్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు .

## చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలి

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేందుకు విద్యార్థులు కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఆదివారం గుంటూరు 29వ డివిజన్ ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ విద్యారంగంతో పాటు క్రీడారంగాన్ని కూడా విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, పవర్ లిఫ్టింగ్ పోటీలకి గుంటూరుని ప్రధాన కేంద్రంగా తయారు చేస్తామని గళ్లా మాధవి తెలిపారు. అదే విధంగా క్రీడాకారులకు తగిన సౌకర్యాలు కల్పించడం తోపాటు అసోసియేషన్ కి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించడం ద్వారా యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా అవకాశం దక్కుతుందని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. అన్ని క్రీడల్లో యువత రాణించి ఆంధ్రప్రదేశ్ కి, భారత దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు మహబూబ్ సుభాని,సంధాని నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ జన్మదిన వేడుకలు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు గ్రామంలో గ్రామ నివాసి అయినటువంటి ద్రోణాదుల ఆదిత్య జన్మదిన వేడుకలు తమ సొంత నివాసమందు అంగరంగ వైభవంగా జరిగాయి ప్రముఖులు పెద్దలు విచ్చేసి తనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా దమ్మాలపాటి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సంస్తాగత ఎన్నికలలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులుగా దమ్మాలపాటి వెంకట శ్రీనివాసరావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏఆర్ఓ తమ్మ వెంగళ రెడ్డి. క్రోసూరు ఇన్చార్జి ఆర్ వో నారు శ్రీనివాసరెడ్డి , ఇంకా పలువురు బిజెపి పెద్దల సమక్షంలో మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సమాజ శ్రేయస్సుకే నారిశెట్టి సాహిత్యం

**ఆచార్య గంగాధర్ ఉపకులపతి నాగార్జున యూనివర్సిటీ**



**గుంటూరు మేజర్ న్యూస్ :** తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడేందుకు నిరంతరం తన రచనల ద్వారా తపనపడే గొప్ప దార్శనికుడు ఆచార్య నారిసెట్టి వెంకట కృష్ణారావు అని నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గంగాధర్ పేర్కొన్నారు. ఇటీవల ఉత్తమ అధ్యాపకులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా విశిష్ట పురస్కారాన్ని నారిశెట్టి వెంకట కృష్ణారావు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నారి శెట్టి శిష్యలు బుక్కే ధనక నాయక్ ఆధ్వర్యంలో పరిశోధక విద్యార్థులు బృందం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అరండల్ పేట మూడో లైన్ లోని గోకులం సమావేశం మందిరంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి విశ్రాంత ఆచార్య బి ఏ ఆర్ సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యాన్ని జాతీయస్థాయిలో ఇనుమడింప చేసే సామర్థ్యం నారిసెట్టికి ఉందని కొనియాడారు. ఇప్పటికే ఎనభైకిపైగా గ్రంథాలను రచించిన నారిశెట్టి మరెన్నో కీర్తి శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షను వెల్లడించారు. విశ్రాంత ఆచార్యులు పి వరప్రసాద మూర్తి మాట్లాడుతూ నారి శెట్టి పరిశోధకులకు మార్గదర్శకులుగా నిలిచారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్ వారి పాలనలో నిషేధించిన నాటకాలను పరిశోధన అంశంగా ఎంచుకొని ఆ రోజుల్లోనే యువ సాహితీవేత్తగా పురస్కారాన్ని అందుకోవడం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. సన్మాన గ్రహీత మారిశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ నా యెడల ఎంతో వాత్సల్యాన్ని చూపించి చిన్నతనంలో నన్ను ప్రేమతో వెన్నంటి ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, నేటి మా సహచర తోటి ఆచార్యులకు సాంగత్యమే నా ఈ సాహిత్య ప్రయాణంలో పురస్కారాలను తెచ్చిపెట్టిందన్నారు. కార్యక్రమంలో నారి శెట్టి వెంకట కృష్ణారావు తోటి ఆచార్యులు, శిష్యులు నారిశెట్టిని పుష్పగుచ్ఛాలు దుస్సాల వారితో ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య బి సింహాచలం, ఆచార్య కె రత్నశీలమణి, ఆచార్య ఎం సురేష్ కుమార్, ఆచార్య నాగరాజు జనసేన నాయకులు వెంకటేశ్వరరావు లు మాట్లాడారు. పలువురు సాహితీ వేత్తలు సాహితి ప్రియులు, యూనివర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో టెస్టులు చేసుకున్నవారికి వెంటనే ఆపరేషన్లు

**కొమ్మినేని రామచంద్రరావు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** నందమూరి రామయ్య సారథ్యంలో శంకరకంటి ఆసుపత్రి వారి సహకారంతో రావెల గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సీనియర్ నాయకులు కొమ్మినేని రామచంద్రరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించటం జరిగినది. వైద్య శిబిరం నిర్వాహకుడు నందమూరి రామయ్య మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 113 మంది కంటి పరీక్షలు చేయించుకొనగా 62 మందికి శుక్లములు గుర్తించినారని వారిని ఆదివారం కొంతమందిని మంగళవారం కొంతమందిని ఉచిత బస్సు సౌకర్యంతో శంకరకంటి ఆసుపత్రికి తీసుకుని వెళ్లి ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేవరపల్లి పాములు ,పాటిబండ్ల సీతారామయ్య ,కోమటి పుల్లారావు ,కొలుకుల ఇన్నారెడ్డి, భీమవరపు సత్యనారాయణ రెడ్డి, కర్రి మార్కు ,షేక్ బుడే సాహెబ్ ,వల్లేటి వెంకటేశ్వరరావు ,కోమటి సాంబశివరావు ,మొక్కల గంగరాజు ,కుంభ చిన్నబ్బాయి ,డాక్టర్ సుకృత ,రవి ,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో విద్యుత్ చార్జీల భారానికి కారణం వైస్ జగన్

- మాచర్లలో మారణ హెూమానికి కారణం : పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్: సాతులూరి కుమార్



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిన్న రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీ రాష్ట్రంలో కరెంటు చార్జీలు పెంపుదలపై రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడానికి ఒక మోసపూరితమైన, పెద్ద డ్రామాకు తెరలేపారు అని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మాచర్లలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు నెలలలో విచ్చలవిడిగా కరెంటు చార్జీలు పెంచాలని ఒక పెద్ద అబద్ధాన్ని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేస్తా ఉన్నారు.. కానీ అసలు నగ్నసత్యం ఏంటి అంటే 2014 -2019 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేవలం 4:50 రూపాయలకి ఒక యూనిట్ విద్యుత్తు నీ కొనుగోలు చేస్తే.. 2019- 2024 సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు సంబంధిత బోర్డుకు అధిక చార్జీలు పెంచాలని లేఖ రాసి 8 రూపాయలు పెట్టి ఒక యూనిట్ విద్యుత్ నీ కొనుగోలు చేసి వాళ్ల జేబులు నింపుక్కోవటానికి, అధికంగా ప్రజలపై 46 వేల కోట్లని అప్పు చేసి,35000 కోట్లు బకాయిలు పెట్టి మా గవర్నమెంట్ లో నేనెందుకు కడతాను అని హుకుం జారీ చేసింది నువ్వు కాదా, ఒకసారి కాదు రెండుసార్లు కాదు ఏకంగా తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి దుర్మార్గంగా ప్రజలను నుండి 32 వేల కోట్లు ముక్కు పిండి వసూలు చేసింది నువ్వు కదా.. కనీసం నిరుపేదల కుటుంబాల నుండి కూడా 98% కరెంటు చార్జీలు పెంచి కరెంటు మాకు వద్దు దేవుడు అనే విధంగా భయపెట్టింది నువ్వు కదా,, అంతే కాదు మిత్రులారా కనీసం కరెంటు డిస్కౌ లకి 2014 -19 లో %ూ% గ్రేడ్లుగా ఉంటే,,2019 -24 సంవత్సరంలో అది మైనస్ సీ గ్రేడ్ లోకి వెళ్ళటం చాలా అవమానకరం అది నీ పరిపాలనని మార్కెట్ మాచర్ల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు ధ్వజమెత్తారు.. కరెంటు చార్జీలు పెంచింది నువ్వే, విద్యుత్ ఛార్జీలు పెంచమని సిఫార్సు లేఖ వ్రాసింది నువ్వే.. ధర్నా చేసేది కూడా నువ్వే.. ఇక నీ నాటకాలు ఆపకపోతే గత ఐదు సంవత్సరాలలో నష్టపోయిన ప్రతి ఒక్కరు కూడా మీ యొక్క వైసీపీ వారి ఇంటి ముందు ధర్నాలు చేయటానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నాము జాగ్రత్త అని హెచ్చరించారు. మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మా వైసీపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జలకంటి బ్రహ్మారెడ్డి పై అబద్దాలు చెప్పటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్టుగా ఉన్నవి.సబ్ జైల్లో ఉన్న మీ వైసీపీ కార్యకర్తలు చాక్లెట్లు వలుసుకొని తింటాఉంటే పోలీసులు అరెస్టు చేసి సబ్ జైల్లో పెట్టలేదు.. మాచర్లలో జరిగిన మరణ హెూమానికి, మాచర్ల అగ్నిగుండం కావడానికి, మాచర్లలో అక్రమాలు ,దందాలు, దౌర్జన్యాలు కి ప్రధానమైన సూత్రధారి జగన్మోహన్ రెడ్డి అయితే పాత్రదారి , దానికి ముఠామేస్త్రి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని ఆ ముఠాలో నాయకులే ఈరోజు సబ్ జైల్లో ఉన్నదని మాచర్ల ప్రాంత ప్రజలతోపాటు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా తెలుసు. ఇంకో నిజమేంటంటే మా నాయకులు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నియోజకవర్గ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో గాని, ఎమ్మార్వో ఆఫీస్ లో గానీ ,ఏ ప్రభుత్వ ఆఫీసులో గానీ వైసీపీ అయిన టిడిపి అయినా ప్రతి ఒక్కరు కూడా నా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు వారికి తప్పకుండా పనిచేయాలని ముక్తకంఠంతో ఆర్డర్ వేయడం జరిగిన విషయం నీకు తప్ప ప్రతి ఒక్కరికి తెలుసు.. ఇలాంటి కవ్వింపు చర్యలకు, రెచ్చగొట్టే మాటలు మానుకోకపోతే భవిష్యత్తులో కూటమి నాయకులు తగిన బుద్ధి చెప్తామని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలే లుర్దు రాజు,ఆలేటి జయరాజు, పసుపులేటి రోహిత్ నాయుడు, ఆంజనేయులు, ఆలేటి మరియదాసు, జయరాం నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు మండల బిజేపి అధ్యక్షులుగా కతారి దత్తప్రసాద్ సాగర్ ఏకగ్రీవం

**ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వై.వి.సుబ్బారావు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు బిజెపి మండలం అధ్యక్ష ఎన్నికలు మండల అధ్యక్షులు కతారి. దత్తప్రసాద్ సాగర్ అధ్యక్షతన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వై.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. అధ్యక్షుని కొరకు కతారు దత్తప్రసాద్ సాగర్ నామినేషన్ ను శ్రీమతి వసంత కుమారి ప్రతిపాదించగా, చిమటా శివయ్య బలపరిచారు. ఈ ఎన్నికకు ఏకైక నామినేషన్ రావడం వలన బిజెపి మండల అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవమైనదని మండల రిటర్నింగ్ అధికారి తోట శ్రీనివాసరావు తెలుపుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వై.వి.సుబ్బారావు కతారి. దత్తప్రసాద్ సాగర్ బిజెపి మండల అధ్యక్షునిగా ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మండల ఎన్నికల అధికారి తోటి.శ్రీనివాసరావు మండల సహాయ ఎన్నికల అధికారి జూటూరి. బొలయ్య కొండా.అమర్నాథ్,టి.శివశంకర్, ఇక్కుర్తి.సాంబశివరావు, చిమటా. శివయ్య,తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కతారి .దత్తప్రసాద్ సాగర్ సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు ఏవి?

- హైవే రోడ్లపై హెచ్చరిక బోర్డులు ఎక్కడ
- గత వారం రోజులుగా నాలుగు రోడ్డు ప్రమాదాలు
- తప్పు పోలీస్ శాఖ వారిదా లేక హైవే వారిదా?

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి పట్టణంలో మాచర్ల టర్నింగ్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత వారం రోజుల్లో అద్దంకి నార్కెట్ పల్లి హైవేపై నాలుగు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గత ఆదివారం అతి వేగంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గొర్రెల మందపై దూసుకు వెళ్లి 182 గొర్రెలు మృతి చెందాయి ఇద్దరు గొర్రెల కాపరులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే రోజు సాయంత్రం మిర్చి లోడుతో వెళ్తున్న లారీ. బైక్ పై వెళ్తున్న ఇద్దరిని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి ఇలా తరచూ రోడ్డు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి అనే విషయానికి వస్తే దాచేపల్లి మండల ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్న మాట హైవేపై ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేవని మాచర్ల నుండి ఇటు దాచేపల్లి ఎక్కేటప్పుడు అటువైపు ఎటువంటి హెచ్చరిక బోర్డులు గాని స్పీడ్ బ్రేకర్లు కానీ లేకపోవడంతో అతివేగంతో వాహనదారులు రోడ్డు క్రాస్ చేస్తున్నారని దీనిపై పోలీసు శాఖ ఎటువంటి నష్ట నివారణ చర్యలు చేపట్టకపోవడం పై విమర్శలు వెతుతున్నాయి. అంతేకాకుండా మాకు ఎటువంటి బాధ్యత లేదు అన్నట్టుగా హైవే రోడ్డు వారు వైఫల్యం చెందారని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా ఇటు తంగేడ రోడ్డు నుంచి హుజూర్నగర్ జగ్గయ్యపేట వెళ్ళటానికి గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఇటు తిరగాలంటే ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందని దీనిపై హైవే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి అని అంతేకాకుండా ఫ్లైఓవర్ నుంచి అధిక వేగంతో వాహనాలు వస్తూ ఒక్కొక్కసారి కంట్రోల్ అవ్వక దుకాణాలలో కూడా దూసుకు వచ్చిన ఘటనలు కూడా గతంలో ఉన్నాయి అక్కడ కూడా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు





ఇటీవల మాచర్ల రోడ్డు వద్ద ఢీకొట్టిన రెండు బైకులు, తంగెడ రోడ్డు వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేని దృశ్యం

# బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు





- నిరుపయోగంగా దాచేపల్లి బస్టాండ్
- ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి ఇప్పుడు రాష్ట్రంలోనే తెల్ల రాయి కనిజ సంపద ఉన్న ప్రముఖ పట్టణం ఇక్కడ దాదాపు 200 ముగ్గు మిలలు ఉన్నాయి. మండలంలో మూడు పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం నగర పంచాయతీగా మారింది. గురజాల నియోజకవర్గం లోని పిడుగురాళ్ల తర్వాత దాచేపల్లి రాజకీయ పరంగా ప్రముఖ స్థానం. తెలంగాణ సరిహద్దు దాటగానే హైవే పైన ఉన్న ఒక నగరం. ఇంత పెద్ద పట్టణానికి కనీసం బస్టాండ్ కూడా లేదు దాదాపు 20 సంవత్సరాల క్రితం బస్టాండ్ నిర్మాణం జరిగింది కానీ ఆ బస్టాండ్ లోకి బస్సులు వెళ్లడం లేదు బస్సులు రావటం లేదని ప్రయాణికులు వెళ్లడం లేదు ఎండ అయినా వాన అయినా చలి అయిన ప్రయాణికులు రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం వేచి చూడవలసిందే. దాచేపల్లి నుండి అటు తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ హైదరాబాద్ ఇటు తంగడ రోడ్ నుంచి జగ్గయ్యపేట హుజూర్‌నగర్ వెళ్ళటానికి ప్రయాణికులకు జంక్షన్ పాయింట్ గా ఉంది. అనునిత్యం గుంటూరు నరసరావుపేట విజయవాడ వైపు ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. దాచేపల్లి మండలంలో దాదాపు లక్ష మంది పైగా జనాభా ఉన్నారు. కానీ బస్టాండ్ లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. అవసరం లేని చోట ఫ్లైఓవర్ నిర్మాణం జరగటం వల్ల బస్టాండ్ నిరుపయోగంగా మారింది. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి దాచేపల్లి పట్టణానికి బస్ స్టాండ్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు

# పల్నాడు జిల్లాలో 31 రాత్రి పోలీస్ ఆంక్షలు..

## పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు వెల్లడి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** .నూతన సంవత్సర వేడుకలు మరియు సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు/ మ్యూజిక్, సిస్టంలు ఉపయోగించుకునేందుకు తప్పనిసరిగా సంబధిత పోలీస్ అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందాలని పల్నాడు ఎస్పి కంచి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. పల్నాడు జిల్లాలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. న్యూస్ పేపర్లు, మాగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని, ప్రకటనలు గాని, వాడకూడదు. .వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, అశ్లీల సంజ్ఞలు నిషేధించబడ్డాయన్నారు. మద్యానికి సంబంధించి సంబధిత అధికారులు అనగా అబ్కారి శాఖ వారి నుండి లైసెన్స్ లేఖ అనమతి లేనిదే లిక్కరు అమ్మకాలను నిషేధించినట్టు చెప్పారు. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు సరియైన లైటింగ్ సదుపాయం, కూర్చొనే సదుపాయం, టాయిలెట్ సదుపాయం కల్పించాలన్నారు ..వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు ప్రజలకు ప్రమాదం కలిగించేటటువంటి కార్యక్రమములు, విన్యాసములు నిషిద్ధం. ప్రేలుడు పదార్ధములు, ఫైర్ అర్క్స్ ఉపయోగించుట పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. ప్రజలు పబ్లిక్ ప్రదేశాలలో లిక్కర్ సేవించుట మరియు పేకాట ఆరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడకూడదని హెచ్చరించారు. (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). మద్యం త్రాగి వాహనములు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడును. ఇందుకు గాను అన్ని కూడళ్ళ లో అల్కో మీటర్లు ఉపయోగించి మద్యము త్రాగి వాహనములు నడిపిన వారిని తనిఖీ చేయడం జరుగుతుంది. అటువంటి సంఘటనల్లో మద్యము త్రాగి డ్రైవ్ చేసినవారి వాహనాన్ని సీజ్ చేసి రికార్డులు స్వాదీనం చేసుకొని నిందుతులను సంబధిత కోర్టులలో హాజరు పెట్టుదురు. అట్టివారికి మోటారు వాహన చట్టం ప్రకారం రూ.10,000/- లు జరిమానా లేక 6 నెలల వరకు కారాగార శిక్ష లేదా రెండు విధించే అవకాశం ఉందన్నారు. త్రాగి వాహనం నడిపి శిక్ష పడిన వాహానదారుని యొక్క లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. కూడళ్ళలో ఏర్పాటు చేసిన సి.సి. కెమేరాలు ద్వారా రికార్డింగ్ చేసి, పోలీస్ కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు పర్యవేక్షిస్తారు ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నట్లు ఎస్పీ శ్రీనివాసరావు చెప్పారు. వాహనాలను అతి వేగంగా నడపడం, సైలెన్సర్ లు తీసి వాహనాన్ని నడపడం, హారన్ అదే పనిగా మ్రోగించడం, రాంగ్ రూట్లలో డ్రైవ్ చేయడం, వాహనం పై విన్యాసాలు చేయడం, జిగ్ జాగ్ గా డ్రైవ్ చేయడం, స్నేక్ డ్రైవింగ్ ప్రమాదకరమని చెప్పారు. వాహనాము లను అనుమతి లేనిచోట పార్కింగ్ చేయరాదు. అట్లు చేసిన యెడల అట్టి వాహనము లను టోయింగ్ వాహనాల ద్వారా తొలగించబడును. అన్ని ప్రాంతలలో పోలీస్ చెక్ పోస్ట్స్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించబడును. మహిళలు ఒంటరిగా, జనావాసాలు లేని ప్రదేశాలకు వెళ్ళవద్దని ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు.

## బాధ్యతతో ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించాలి : కమిషనర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు భాధ్యతగా ఉండాలన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి పొత్తూరు, చౌడవరం, జూనం చుండూరు ప్రాంతాల్లో వీధి లైట్లు, పారిశుధ్యంలను ఆకస్మిక తనిఖీ చేశారు. గతంలో వీధి లైట్లు సమస్యపై స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించిన అనంతరం కమిషనర్ ఆదేశాల మేరకు వీధి లైట్లు ఏర్పాటు చేయడంపై స్థానికులు కమిషనర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానికులను సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకొని, పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని, నూతన డ్రైన్లు, కల్వర్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఈ ఈని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి స్తానిక సచివాలయ కార్యదర్శులు, అధికారులు భాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## భూముల మార్కెట్ ధర పెంపుపై పునరాలోచనలో ప్రభుత్వం...!

- జనవరి 1 నుంచి పెంపు ఉన్నట్లు? లేనట్లా?
- నేడు కీలక సమావేశం జరిగే అవకాశం
- అన్ని అంశాలు చర్చించాకే నిర్ణయం అంటున్న ప్రభుత్వం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న నిర్ణయంపై సర్కారు పునరాలోచనలో పడింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరలను పెంచాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసింది. అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లలో అనేకసార్లు భూముల మార్కెట్ ధరలను పెంచారు. దీని వల్ల ప్రజలు, సామాన్యులపై ఎనలేని భారం పడింది. నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం పెంచుకునేందుకు మార్కెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై అధికారులు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ప్రజల ఇతిబాధలు పట్టించుకోకుండా ఆదాయం పెంపే లక్ష్యంగా ఏకంగా ఏటా 14వేల కోట్ల రెవెన్యూ చూపించేలా ప్రతిపాదనలు చేశారు. దీనిపై ఆర్థికశాఖ గంపెడాశలు పెట్టుకుంది. ఇది అమలైతే ఒక్క రిజిస్ట్రేషన్ల ద్వారానే ఏటా 14వేల కోట్ల ఆదాయం వస్తుందని, కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచేందుకు అనుమతించాలని ఆర్థికశాఖ, రెవెన్యూశాఖల అధికారులు ముఖ్యమంత్రి వద్ద పట్టుబట్టారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 2025 జనవరి 1 నుంచే భూముల మార్కెట్ ధరలు పెంచాలని తొలుత నిర్ణయించింది. దీనిపై ప్రజల్లో కొంత ఆందోళన, అలజడి నెలకొన్నాయి. భూముల ధరలు పెంచొద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలూ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుందామని, జనవరి 1 నుంచి భూముల మార్కెట్ ధరల పెంపు నిర్ణయం అమలును వాయిదావేయాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు ఇచ్చారు. ఈనెల 30న మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో జోనల్ రెవెన్యూ సమావేశం జరగనుంది. అదేరోజు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి అనగాని 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. 'మాది ప్రజా ప్రభుత్వం. వారికి కష్టం కలిగేలా ఏకపక్ష నిర్ణయాలు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంతకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. కాబట్టి భూముల మార్కెట్ ధరలు పెంచాలన్న అంశంపై మరోసారి అధికారులతో చర్చించాలనుకున్నాం. రెవెన్యూ సదస్సులో రెండో సెషన్ తర్వాత రిజిస్ట్రేషన్ ఐజీలతో సమావేశం నిర్వహించి తాజా పరిస్థితిపై వారిచ్చే నివేదికలపై చర్చిస్తాం. ఆ త ర్వాత సీఎంకు నివేదిస్తాం' అని అనగాని స్పష్టం చేశారు. ఇప్పటికే నిఘా విభాగం కూడా ఈ అంశంపై నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. 'రాష్ట్రంలో ఒకవైపు రెవెన్యూ సదస్సులు గ్రామగ్రామాన జరుగుతున్నాయి. ప్రభుత్వం తమ సమస్యలు తీరుస్తుందన్న నమ్మకంతో ప్రజలు భారీగా తరలివచ్చి సదస్సుల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇస్తున్నారు. ఈ తరుణంలో భూముల మార్కెట్ ధర లు పెంచడం ప్రతికూల ప్రభావం చూపిస్తుంది' అని నిఘా విభాగం ప్రభుత్వానికి సూచించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## మాతృభాషను పరిరక్షించుకుందాం..

**తెలుగుకు వెలుగులు తీసుకొద్దాం : అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగు భాష, తెలుగు జాతి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత కవులు, రచయితలపై ఉందని 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల గౌరవాధ్యక్షుడు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్‌జిల్లా విజయవాడలో రెండ్రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడారు. "చెన్నైలో ఇటీవల ఓ సినీనటి మాట్లాడుతూ.. తమిళనాడుకు తెలుగువారు పరిచారకులు (సేవకులు)గా వచ్చారని చెప్పారు. అది వాస్తవం కాదు. తమిళనాడును మొదట పాలించింది తెలుగువారే... ఆ తర్వాతే తమిళులు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి అత్యధిక సంఖ్యలో ముఖ్యమంత్రిగా పనిచేసింది కూడా తెలుగువారే. శ్రీకృష్ణ దేవరాయలు, రాణి మంగమ్మ, నాయకరాజులు తెలుగులోనే పరిపాలన చేశారు. తమిళనాట తెలుగు ఓ వెలుగు వెలిగింది తప్ప.. దాస్య ప్రవృత్తితో తెలుగువారు అక్కడ లేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించేందుకు తమిళులెవరూ ముందుకు రాలేదు. సైమన్ కమిషన్ వస్తే గుండుకు ఎదురుగా గుండె చూపిన వ్యక్తి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. ఉప్పు సత్యాగ్రహానికి మహాత్మాగాంధీ పిలుపునిస్తే.. కాశీనాథుని నాగేశ్వరరావు, ప్రకాశం పంతులు, దుర్గాభాయమ్మ నాయకత్వం వహించారు. మద్రాసు నగరంలో ఏ కార్యక్రమమైనా విజయవంతంగా నడిపించిన ఘనత తెలుగువారిది. మనలో భాషాభిమానం, జాతీయాభిమానం తగ్గింది. ఫలితంగా తమిళనాడులో ఉన్న తెలుగువారు.. తెలుగువారని నమోదు చేసుకోకపోవటంతో రెండో స్థానంలో ఉన్న తెలుగు భాష నాలుగో స్థానానికి పడిపోయింది. త్వరలో జరగబోయే జనగణనలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రతి తెలుగు వ్యక్తి.. తెలుగువారని నమోదు చేసుకోవడం ద్వారా తెలుగు భాషను మళ్లీ రెండో స్థానానికి తీసుకెళ్లాలి.

# వినుకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన నరసరావుపేట డీఎస్పీ

**లోక్ అదాలత్ కేసుల పరిష్కారమందు జిల్లాలో వినుకొండ పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానం నిలిచినందుకు సిబ్బందిని అభినందించిన డీఎస్పీ**

**క్రిమినల్ చర్యలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరిక**






**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆదివారం నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు వార్షిక తనిఖీలు నిర్వహించారు... ఇందులో భాగంగా రికార్డులు పరిశీలించి, సిబ్బంది కి తగు సూచనలు చేశారు... అనంతరం ఇటీవల జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ప్రారంభించిన "మీతో – మేము" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన వర్టికల్ టీవీ, సైబర్ నేరాల గురించి మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పట్టణ మరియు మండల ప్రజలకు వివరించారు.. అనంతరం స్టేషన్ అవరణయందు మొక్కలు నాటారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ ఏవరైనా క్రిమినల్ చర్యలకు పాల్పడుతూ, అటువంటి వారిపై రెండు అంతకన్నా ఎక్కువ క్రిమినల్ కేసుల్లో ఉంటే అటువంటి వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శోభన్ బాబు, ఎస్ఐ లు స్వర్ణలత, షమీర్ భాషా, సత్యనారాయణ, సాయిరెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య పనుల పట్ల కార్మికులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల పట్ల కార్మికులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆదివారం కమిషనర్ భాగ్య నగర్, పట్టాభిపురం, ద్వారకా నగర్, గోరంట్ల, షాప్ ఎంప్లాయిస్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య పనులు, ఓసి కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, ప్రజారోగ్య విభాగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే నూతన కాంపాక్టర్ బిన్లు, పుష్ కాట్స్ అందించామని, వెహికిల్ షెడ్ లో పారిశుధ్య పనులకు వినియోగించే వాహనాల మరమత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. త్వరలో ప్రతి డివిజన్ కు ఒక ట్రాక్టర్ ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో పారిశుధ్య పనుల మెరుగుదల కోసం కృషి చేస్తుంటే కొంత మంది సిబ్బంది, అధికారులు నిర్లక్ష్య వైఖరితో ఉంటున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు మరింత శ్రద్ధ చూపాలని, ఎంహెచ్ఓ, సిఎంఓహెచ్ లు రోజు ఉదయం, మధ్యాహ్నం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో గతం కంటే మెరుగుదల ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో రాలేదన్నారు. తమ రోజువారీ పర్యటనల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. నగర ప్రజలు కూడా గుంటూరు నగరాన్ని సుందర, శుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవడానికి నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. తమ ఇంటి ముందుకు చెత్త తీసుకోవ దానికి ప్రజారోగ్య కార్మికులు రాకుంటే జిఎంసి కాల్ సెంటర్ 0863–2345103 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నగరంలో బ్లాక్ స్పాట్స్ నిషేదించామని, ప్రజలు తమ ఇళ్లల్లో వ్యర్దాలు రోడ్ల లేదా కాల్వల్లో వేస్తే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పర్యవేక్షణ చేయిస్తున్నామని, సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్ ల కొలతలు, ర్యాంప్ లు, డ్రైన్ల పై ఆక్రమణలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులకై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసిపిలు రెహ్మాన్, మల్లిఖార్జున, శానిటరీ ఇన్స్పెక్టర్లు, టిపిఎస్ లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాపూజీ విద్యాలయంలో కోలాహలంగా

# భజనలు, కూచిపూడి నృత్యాలు

**చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు**





**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి ఆత్మకూరులోని బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆదివారం నాటికి 14వ రోజు చేరుకున్నాయి. ప్రత్యేకించి చిన్న జీయర్ స్వామి భక్తులకు ప్రవచనములను చెప్పడం జరిగింది. అదేవిధంగా విజయనగరం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన భక్తులు కోలాహలంగా గోదాదేవికి దీక్షాపరులు, 500 మందితో భక్తులు సారె సమర్పించారు. ఈ సందర్భంగా భజనలతో కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు. భక్తులకు చిన్న జీయర్ స్వామి ప్రసాదాలను అందజేశారు. బాపూజీ విద్యాలయమంతా జైశ్రీరామ్, జైశ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించింది. ఈ ధనుర్మాస వ్రత మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను బాపూజీ విద్యాలయం అధినేత యర్రాకుల తులసీరామ్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు.. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



# నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

సూర్య
www.suryaa.com

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పారదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆఫీస్ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆఫీస్ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆఫీస్ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 8019199991 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | పి.అమర్<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9985646999 |

| | | | | |
|---|---|---|---|---|
| ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 | డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |